ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 01.10.2023 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

**1.తెలంగాణలో జాతీయ పసుపుబోర్డును, సమ్మక్క-సారలమ్మ పేరుతో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు.**

**2. ప్రధానమంత్రి ఈ రోజు మహబూబ్ నగర్ లో 13 వేల 550 కోట్ల రూపాయల వ్యయం గల పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు.**

**3.బీఆర్ఎస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు విశ్వాసం కోల్పోయారని, వారుమార్పును కోరుకుంటున్నారని నరేంద్రమోదీ అన్నారు.**

**4. మహాత్మగాంధీకి నివాళిగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించారు.**

పీఎం మహబూబ్ నగర్

-తెలంగాణ లో సమ్మక్క సారక్క పేరుతో గిరిజన యూనివర్సిటీ , పసుపు బోర్డ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రదానమంత్రి నరేంద్ర మోడి ప్రకటించారు , అలాగే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్థాయిని Institute of Eminence ga పెంచుతున్నట్లు ప్రకటించారు.మహబూబ్నగర్ లో ఈ మధ్యాహ్నం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంబోత్సవాలు శంకుస్థాపనాలు చేస్తూ .. పసుపు బోర్డు ఏర్పాటు వల్ల పసుపు రైతులకు అన్ని రకాల సహాయము లభిస్తుందని అన్నారు . అలాగే ట్రైబల్ విశ్వ విద్యాలయము ఏర్పాటు కు 900 కోట్ల రూపయలు అందించనున్నట్లు ప్రకటించారు .

బైట్ ..

మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ఆర్థిక కార్యకలాపాలు పెరిగి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వీటితో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ప్రధాన మంత్రి అన్నారు.food processing mega park గురించి ప్రస్తావిస్తూ ప్రధాన మంత్రి దీని ద్వారా వరంగల్, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు . 13 వెయిల 500 కోట్ల రూపాయల విలుపైన ప్రొజెక్టులకు ప్రధానమంత్రి జాతికి అంకితం చేశారు. మునీరాబాద్ –మహబూబ్ నగర్ సెక్షన్ లోని జక్ లేర్ – కృషన మధ్య నిర్మించిన రైల్వే ట్రాక్ ను జాతికి అంకితం చేశారు .2 వెయిల 661 కోట్ల రూపాయల తో హస్సన్ – చర్లపల్లి మధ్య HPCL నిర్మించిన LPG పైప్ లైన్ కూడా ప్రారంభించారు కాచిగూడ- రాయచూరు- కాచిగూడ మధ్య నడిచే డెము ట్రెన ను ప్రారంబించారు . సూర్యాపేట- ఖమ్మం మధ్య నిర్మించిన four lane రహధారిని ప్రారంబించారు. హైదరాబాద్ – ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణపట్నం మధ్య నిర్మించే multin product pipe line కూడా ప్రధాని శంకుస్థాపన చేశారు 6 వయిల 400 కోట్ల రూపాయలతో నిర్మించే పలు రహదారుల ప్రాజెక్టులకు శంకుస్థాపనాలు చేశారు.

--ఎం.ఎస్.ఎల్

**PM PUBLIC-MEET**

**-**సంక్షేమ పథకాల పేరుతో రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ రోజు విమర్శించారు. మహబూబ్ నగర్ లో రాష్ట్ర బీజేపీ పార్టీ ఏర్పాటు చేసిన పాలమూరు ప్రజాగర్జన బహిరంగ సభలో ప్రధానమంత్రి మాట్లాడుతూ..బీఆర్ ఎస్ పార్టీపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని వారు మార్పు, పరివర్తన, హామిల అమలును కోరుకుంటున్నారని అన్నారు. ఈ రోజు శంకుస్థాపన

చేసిన అభివృద్ధి ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని ఆయన అన్నారు. ప్రజలు, రైతులు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సులభంగా ప్రయాణించేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని గతంలో ఉన్న మౌలిక సదుపాయాలు, ఇప్పుడున్న సౌకర్యాలకు పోలిక లేదని ఆయన అన్నారు. మోదీ హామీపై ప్రజలకు విశ్వాసం ఉందని, తను చేసిన హామీని తప్పక అమలు చేస్తానని ప్రజలు నమ్ముతున్నారని మోదీ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంలు కుటుంబ రాజకీయాలు నడుపుతున్నాయని విమర్శించారు. పీఎం కిసాన్ సమ్మాన్ పథకం ద్వారా తెలంగాణలో రైతుల కోసం పది వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఇచ్చిన హామీలను అమలు చేయడం విఫలం అయ్యారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేస్తున్నప్పుడు ముఖ్యమంత్రి రాలేదని ఆయన ఆరోపించారు. బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ మోదీ ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించారు.

**--MSL**

**SWACHATA**

-ఏక్ తారీక్..ఏక్ గంట, ఏక్ సాథ్.. స్వచ్ఛతా నినాదంతో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు శ్రమదానం తో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించారు. మహాత్మగాంధీకి నివాళిగా ఈ రోజు ఉదయం పది గంటలకు ప్రజలంతా ఒక్కతాటిపైకి వచ్చి..పరిశుభ్రతకు, దేశ ఉజ్వల భవిష్యత్తుకు సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. గత మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి స్వచ్ఛత హీ సేవ అభియాన్ ప్రాముఖ్యతను ప్రముఖంగా ప్రస్తావిస్తూ... ఈ రోజు స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

హైదరాబాద్ రాజ్ భవన్ లో శ్రమదానం కార్యక్రమాన్ని గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ నిర్వహించారు.  పరిశుభ్రమైన, పచ్చని దేశం కోసం సమిష్టి బాధ్యత తీసుకోవాలని గవర్నర్ ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఈ కీలకమైన మిషన్ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ అచంచలమైన నిబద్ధతను గవర్నర్ ప్రశంసించారు .పర్యావరణ పరిరక్షణ పట్ల రాజ్ భవన్ అంకితభావాన్ని గవర్నర్ పునరుద్ఘాటించారు. హైదరాబాద్ లో  నల్లకుంట శంకర్‌మఠ్ సమీపం నుంచి ఫీవర్ హాస్పిటల్ వరకు జరిగిన.. శ్రమదానం లో చేసిన కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి పాల్గొన్నారు.స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలంతా స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

--(DD)

**స్వచ్ఛత- సిరిసిల్ల**

**-రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో ఈరోజు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించినట్టు బిజెపి కన్వీనర్ మార్త సత్తయ్య ఆకాశవాణి కి చెప్పారు. (PTC)**

**BYTE**

**స్వచ్ఛత- వనపర్తి**

**వనపర్తి జిల్లా పెద్ద గూడెం గ్రామంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ భారత్ కార్యక్రమం చేపట్టారు.గ్రామం లోని ఆర్టీసీ బస్సు స్టాండ్ ఆవరణలోనూ, ,రోడ్డుకు ఇరువైపులా శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా డిఆర్డిఓ నరసింహులు ఆకాశవాణితో మాట్లాడుతూ...(PTC)**

**BYTE**

**ANGANWADI**

-రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు త్వరలో ప్రకటించే వేతన సవరణ సంఘంలో అంగన్ వాడీలను కూడా చేర్చాలని  ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు నిర్ణయించినట్టు ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు చెప్పారు. ప్రస్తుతం సమ్మెలో ఉన్న అంగన్  వాడీల మెజార్టీ సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని ఆయన చెప్పారు. మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులను కూడా ప్రభుత్వం విడుదల చేసిందని మిగతా డిమాండ్లపై నివేదిక ఇవ్వాల్సిందిగా.. మహిళా శిశు సంక్షేమ కార్యదర్శిని ఆదేశించామని హరీష్ రావు తెలిపారు.

-డెస్క్

దళిత బంధు

-రాష్ట్రంలో రెండవ దశ దళిత బందు  పతకము  కింద అందిన ధరఖాస్తుల పరిశీలన ప్రారంభ మయ్యింది ప్రతి నియోజక వర్గము లో 1100 మంది లబ్ధి దారులను ఎంపిక చేయాల్సింది గా కలెక్టర్ లు  M L A ల ను ప్రభుత్వము ఆదేశించింది. కాగా ఇప్పటి వరకు 72 నియోజక వర్గాలలో 50 వేల దరఖాస్తుల పరిశీలన  జరుగుతోందని అధికారులు చెప్పారు.

--డెస్క్

డబుల్ బెడ్ రూమ్

-జీహెచ్ఎంసీ పరిధిలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ మూడో విడత కార్యక్రమాన్ని రేపు, తిరిగి ఐదవ తేదీన చేపడతామని మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఎంతో విలువైన స్థలాల్లో ప్రభుత్వం తొమ్మిది వేల 600 కోట్ల రూపాయల వ్యయంతో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టిందని, మంత్రి తెలిపారు. మొదటి విడతలో

11,700 మందికి, రెండో విడతలో 13,200 మందికి ఇళ్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. మూడో విడతలో 36,884 మందిని ఎంపిక చేశామని చెప్పారు.

--(DESK)

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN DATED 1st OCTOBER, 2023**

**JNR : MMA** **PAGE NO: 01**

## HEADLINES

1. Prime Minister Narendra Modi has announced National Turmeric Board and Sammakka Saralamma Tribal University for Telangana.
2. Narendra Modi dedicated several development projects worth 13,550 crore rupees in Mahabubnagar today.
3. Prime Minister said people of Telangana have lost faith in BRS Government and they are looking for change and transformation.
4. People across Telangana today participated in cleanliness drive to pay tribute to Mahatma Gandhi.

**PM-MAHABUBNAGAR:** Prime Minister Narendra Modi has announced National Turmeric Board and Sammakka Saralamma Tribal University for Telangana. He declared Hyderabad Central University as an Institute of Eminence by the Prime Minister. Speaking after inaugurating and dedicating several developmental projects at Mahabubnagar this afternoon, he said the turmeric board will extend help to all turmeric farmers on all aspects of turmeric crop. He also announced 900 crore rupees to the Tribal University. ***BYTE***

Stating that the infrastructure development will augment economic activity in the region, he said these infrastructure and developmental projects will increase the employment opportunities and improve the lives of people. Referring to the Food Processing mega park, he said it especially helps people of Hanamkonda, Warangal, Khammam, and Mahabubnagar districts. He dedicated to the nation and laid foundation